తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
7 మార్చి 2026

పేజీలు - 8



# ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి చర్యలు

మంచిర్యాల, మార్చి 6 (జనంసాక్షి) : ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్ కుమార్, 3వ వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్ లతో కలిసి హాజరయ్యారు.




వార్త మెయిన్ 3లో



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నిర్మల్ రూరల్, మార్చ్6 (జనం సాక్షి) : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి (జిల్లా ఇన్ చార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి జూపల్లి, ఆదిలాబాద్ కలెక్టరేట్ నుంచి, ఎంపీ గోడం నగేష్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు అభివృద్ధి,సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో మెరుగ్గా అందాలన్న ఉద్దేశ్యంతో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు, అన్ని శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు పకడ్బందీగా మిగతా 8లో..



## ఇందిరమ్మ గృహ ప్రవేశం

- పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది : ఎమ్మెల్యే రేవూరి

హనుమకొండ ప్రతినిధి మార్చి 6 (జనం సాక్షి) :శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ డివిజన్ గరీబ్ నగర్ మరియు ధర్మారం గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలి

## లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలి : మంత్రి కొండా సురేఖ




మహబూబాబాద్ బ్యూరో, మార్చి 06(జనం సాక్షి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

వార్త మెయిన్ 12లో

## వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మేగా వైద్య శిబిరం

### వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్



**ములుగు/వెంకటాపూర్,మార్చి06(జనం సాక్షి):**-ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక వందరోజుల కార్యక్రమంలో భాగంగా తేదీ 06 మార్చి 2026 శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ నందు స్పెషలిస్ట్ వైద్యాధికారులచే మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో దాదాపుగా (205) మంది ప్రజలకు వైద్య సేవలను అందజేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,వెంకటాపూర్ వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్ తెలియజేశారు.ఈ యొక్క శిబిరంలో స్త్రీల సంబంధిత సమస్యల పై (67) మందికి ఎముకల సంబంధిత సమస్యలపై (16) మంది కంటి సంబంధిత సమస్యలపై (34) మందికి దంత సమస్యలపై (13) మందికి ఇతరాత్రా వైద్య సమస్యలనుపై (75) మందికి వైద్య చికిత్సను అందజేయడం జరిగిందని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో భాగంగానే వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జవహర్ నగర్ కేజీవీబీ హాస్టల్ విద్యార్థులకు మరియు మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు స్పెషలిస్ట్ డాక్టర్లచే దాదాపుగా (290) మంది హాస్టల్ విద్యార్థులను పరీక్షించి (134) విద్యార్థులకు చికిత్సను అందజేయడం జరిగిందని తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యా రాణి,నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ అనూష,ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రాజ్ కమల్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజకుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ హరీష్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ రిషిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాడిశెట్టి శ్రీనివాస్,పిహెచ్ఎన్ఓ శోభ,హెల్త్ సూపర్వైజర్ పుష్ప కుమారి,నర్సింగ్ ఆఫీసర్ మునెమ్మ, ఆరోగ్య కార్యకర్తలు అనురాధ స్వప్న,కనకలక్ష్మి,మోతిలాల్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు. రామచందర్ నాయక్



**మరిపెడ మార్చి 6 (జనంసాక్షి)** నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు, మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ సమన్వయంతో పనిచేసి, మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజల మన్ననలను పొందాలని, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు. రామచందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు. ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం. సునీత రవీందర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై వారికి దిశ నిర్దేశం చేశారు. వార్డుల వారీగా నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధులు ఐక్యమత్యంతో పనిచేసి భవిష్యత్తులో రాజకీయ నాయకులుగా ఎదగాలన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన 9 మంది వార్డ్ కౌన్సిలర్లు జాటోతు. సురేష్, మెరుగు. రాము, హాస్టల్ రాములు, మాండన్. కాంతమ్మ, ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వి. యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి. రఘువీరా రెడ్డి, రామ్ లాల్, అఫ్జల్, అంబరీష, ఎస్కే తాజుద్దీన్, రవి నాయక్, ఉపేందర్, మున్సిపాలిటీ కమిషనర్ రామడుగు విజయానంద్, మున్సిపాలిటీ మేనేజర్ శ్రీనివాసరావు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కొత్తగూడ మార్చి 6 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో తీరని విషాదం చోటుచేసు కుంది .మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన చాలమల ప్రశాంత్ (26) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా నర్సంపేట సమీపంలోని నరక్కపేట గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రశాంత్ అక్కడికక్కడే మృతి.చాలమల సాధాకర్ రెడ్డి దంపతులకు ప్రశాంత్ ఒక్కగానొక్క కుమారుడు కళ్లముందే ఎదుగుతూ, చేతికి అందివచ్చిన కుమారుడు అకాల మరణం చెందడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.ఒక్కగానొక్క కొడుకును కోల్పోవడంతో కోనపురం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాదానికి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఉప్పేడు వీరాపురం పాఠశాలని సందర్శించిన సర్పంచ్ మానస



**నూరుగు వెంకటాపురం మార్చి 6(జనం సాక్షి ):**-వెంకటాపురం మండలంలోని ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని స్కూల్స్ , అంగన్వాడీలను సందర్శించిన సర్పంచ్ జెజ్జరి మానస. పాఠశాలలు , అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు.పాఠశాలలో లోనీ విద్యార్థుల , సమస్యలను వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పాలు , గుడ్లు మధ్యాహ్న భోజనం సకాలంలో అందుతు న్నాయా లేదా అని తెలుసు కున్నారు.నాణ్యమైనఆహారాన్ని పిల్లలకు అందించాలని అంగన్వాడి టీచర్స్ కి , స్కూల్ టీచర్స్ కి తెలియజేశారు . నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థులందరికీ చదువుకోవాలని విద్యార్థులను కోరారు. ఈనాటి పిల్లలు రేపటి ఈ దేశ పౌరులని ఈ దేశ భవిష్యత్తు మీ విద్యార్థుల మీద ఆధారపడి ఉందని పిల్లలకు వివరించారు. స్కూల్ కు అవసరమైనటువంటి ఏ కార్యక్రమం అయినా నేను దగ్గరుండి చేపిస్తానని పిల్లలకు మెరుగైన విద్య అందించాలని ప్రవేట్ స్కూల్ ని మించి మన పంచాయతీ స్కూల్స్ లో విద్య అందించాలని టీచర్ల కి విజ్ఞప్తి చేశారు. ప్రవేట్ స్కూల్స్ వైపు విద్యార్థుల,తల్లిదండ్రులు ,చూడకుండా మన బడుల్లో పిల్లలను చేర్చే విధంగా మీ బోధనలు ఉండాలి అని పాఠశాల ఉపాధ్యాయులని సర్పంచ్ మానస కోరారు. గర్భిణీ స్త్రీలను , అంగన్వాడికి వెళ్లే చిన్నపిల్లలను కలిసి పాలు ,గుడ్లు ,బాలమృతం,వంటి పోషక ఆహారాలు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని పంచాయితీ పరిధిలోని కొన్ని గ్రామాల్లో అంగన్వాడి భవనాలు లేక కొంత పిల్లలకు ఇబ్బంది జరుగుతుందని అంగన్వాడీ టీచర్స్ తెలిపారు . వాటి గురించి సంబంధిత అధికారులను కలుస్తామని అంగన్వాడీలకు కూడా నూతన భవనాలు వచ్చే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి తొందర్లోనే అంగన్వాడీ భవనాలను ఏర్పాటు చేస్తామని సర్పంచ్ మానస హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్,సెక్రటరీ రాజు, నాయకులు రామకృష్ణ , నర్సింహులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



### మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దండు శ్రీనివాస్

### అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో విత్తనాల పంపిణీ

**మహా ముత్తారం మార్చి 6 (జనం సాక్షి)**మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఈ సమాజానికి కనువిప్పు కలిగే విధంగా ఎదగాలని, మహిళలను చూసి పురుష సమాజం అసూయపడే విధంగా అన్ని రంగాల్లో దీటుగా నిలబడాలని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దండు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దండు శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఎంతో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. 60 మంది మహిళా రైతులకు పెరటి విత్తనాలు పంపిణీ చేశారు.సార్ఫ్ సంస్థ సీఈఓ నరసింహచారి మాట్లాడుతూ నాబార్డ్, సార్ఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో పండ్ల మొక్కలు, కూరగాయల విత్తనాలు పంపిణీ, పుచ్చకాయ గింజలు అందజేశామని అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. మహిళలకు చాలా మంచి అవకాశాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. ఉద్యానవన శాఖ డివిజనల్ అధికారి మణి మాట్లాడుతూ కూరగాయల తోటల్లో పండ్ల మొక్కలలో ఎలా పెంచాలో మెలకువలను వివరించారు. మండల అభివృద్ధి అధికారి నిశాల్ మాట్లాడుతూ పది గ్రామ పంచాయతీల్లో 400 ఎకరాలలో మామిడి తోటలో పెంచడం జరుగుతుందని 50 మంది రైతులు జీవనోపాధి కలుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచులకు సన్మానం చేశారు. ప్రోగ్రాం మేనేజర్ నరసింహ చారి,టీడీఫ్ కోఆర్డినేటర్లు వీరన్న శేఖర్ దామోదర్ రైతులు మహిళలు పాల్గొన్నారు.

## నూతన పద్ధతులతో పూల సాగు పై రైతులకు శిక్షణ

### జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి. అనసూర్య

**ఆత్మకూరు,మార్చి 6 (జనం సాక్షి):** శుక్రవారం ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతులలో పూల సాగుపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి. అనసూర్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి. అనసూర్య మాట్లాడుతూ రైతులకు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ వివరాలను తెలియజేసి, రైతులు ఆయిలుపామ్,కూరగాయలు, పూవులు తదితర పంటలు సాగుచేసి మేలైన దిగుబడులను సాధించవచ్చన్నారు. ఉద్యాన శాస్త్ర వేత్త జి. వేణుగోపాల్ పూల సాగులో చేపట్ట వలసిన జాగ్రత్తలను, సస్యరక్షణ చర్యలను వివరించారు. సర్పంచ్ ముద్దం సాంబయ్య ఈ కార్యక్రమం ఉద్దేశించి శాస్త్రవేత్తలు చెప్పిన విధంగా ఆధునిక పద్ధతుల లో ఉద్యాన పంటలు సాగు చేసి అధిక , మేలైన దిగుబడులను సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రైతులకు తెలియపరిచినారు. ఉద్యాన శాఖ నుండి వచ్చే అన్ని రకాల రాయితీలను గ్రామంలోని అందరి రైతులు వినియోగించుకోవాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బి. మానస, ఉద్యానశాఖ విస్తరణ అధికారి దేవేందర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్స్ ప్రవీణ్, రంజిత్, భరత్, రైతులు పెండ్లి రమేష్, ముస్కూ ఇందిర, ఎరుకల మల్లారెడ్డి, కడుదుల రమణ రెడ్డి తదిదరులు పాల్గన్నారు.



## పాలకుర్తి లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట



**పాలకుర్తి, మార్చి 06(జనంసాక్షి)**పాలకుర్తి లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట పండింది. ఇటీవల జనగాంలో జరిగిన ప్రాంతీయ సదస్సులో ఈ అవార్డులను అందచేశారు. మండలంలోని పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందడంతో రీజియన్ నాయకులు బెస్ట్ క్లబ్ అవార్డులను పంపిణీ చేశారని, పాలకుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ తెలిపారు. ఈ అవార్డులు రావడానికి సహకరించిన లవ్ సభ్యులు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణ అభివృద్ధికి సహకరించాలి

## తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్




**తొర్రూరు, మార్చ్ 6 (జనంసాక్షి):** తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందులచే ప్రతిజ్ఞ చేయించి, 10వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అన్ని వార్డులలో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాడుగుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ,చకిలేల అలివేణి, జాటోత్ భద్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు



**వరంగల్ ఈస్ట్, మార్చి 06 (జనంసాక్షి):** వరంగల్ నగరంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపురంలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉపాధ్యాయులు రవి, వనం శ్రీవాణి, ఈలాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులే జిల్లా విద్యాశాఖ అధికారిగా, ఏ.ఏ.పి.సిచైర్పర్సన్గా,ప్రధానోపాధ్యాయులుగా , ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. తరగతుల్లో పాఠాలు బోధించడం, హాజరు నమోదు చేయడం, క్రమశిక్షణ పర్యవేక్షణ చేయడం, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సులోనే బాధ్యతలను నేర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. చట్టాన్ని గౌరవించడం, నైతిక విలువలను పాటించడం ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అభినందించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ధారించుకుని కృషితో ముందుకు సాగాలని, గురువులను గౌరవిస్తూ విద్యను సాధనగా తీసుకోవాలని సూచించారు. స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులు పరిపాలనా విధానాలను అవగాహన చేసుకుని సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , పాఠశాల ఏఏపీసి చైర్ పర్సన్ , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకి ఘనస్వాగతం



**నెరడిగొండ మార్చి6 (జనంసాక్షి):** జిల్లా ఇంచార్జి మాజీ జూపల్లి కృష్ణారావు కు మాజీ ఎంపీ సోయం బాపురావు తో కలిసి స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్.శుక్రవారం రోజున మండల కేంద్రంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కి రోల్ మమడ టోల్ ప్లాజా వద్ద ఘనంగా స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, ఆయనతో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు వారితో పాటు నాయకులు పోతారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిత్రే నారాయణ సింగ్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేద కుటుంబాలకు ఇల్లు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పేద కుటుంబాలకు ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని చెల్పూరులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహం లేని పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ లను చెల్పూర్ గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగ శిబిరం నిర్వహణ



**కేసముద్రం, మార్చి 6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో ఈ నెల 8వ తేదీ న అంతర్ముఖ, ఆనంద,ఆరోగ్య యోగ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చిర్రయాకాంతం గౌడ్,చింతనూరి సతీష్ లు తెలిపారు.ఈ యోగ శిబిరం శ్రీ సత్యసాయి ధ్యానమండలి,విజయవాడ ఆధ్వర్యంలో పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ మార్గదర్శకత్వంలో జరిగే ఈ శిబిరంలో యోగాభ్యాసం ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపర్చుకోవడం,అంతర్ముఖ ఆనం దాన్ని పొందడం,జీవితాన్ని సానుకూల దృక్పథంతో సాగించడం వంటి అంశాలపై సాధన, ఉపన్యాసాలు నిర్వహిస్తారు. ఈ యోగ శిబిరంలో పాల్గొనే వారికి జీవితంలో సానుకూల మార్పులు చోటుచేసుకుం టాయని వారు పేర్కొన్నారు.ఈ శిబిరంలో పాల్గొనదల చిన వారు ముందుగా పేరు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఆసక్తి గల భక్తులు, యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్లు: 9440634729, 9848211290, 9948628072

# మండల ఉప సర్పంచ్‌ల ఫోరం ఎన్నిక

**అధ్యక్షులుగా లకావత్ సవేందర్**



**మల్హర్, (జనంసాక్షి):** తెలంగాణా రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బోట్ల కార్తీక్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో మండలం లోని కొయ్యూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ ను ఉప సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం వారు మాట్లాడు చూ మండలంలో ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఉప సర్పంచుల హక్కులను గుర్తించేలా పోరాడుతనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు,రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డికి నా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కాళేశ్వరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**కాళేశ్వరం , (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామపంచాయతీ లో సర్పం చ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగి నది. తదుపరి గ్రామ పంచాయతీ ఆవరణలో శానిటేషన్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

## ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్



**ఖానాపూర్ రూరల్ 6 మార్చి (జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వామ్యులు కావాలని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కోరారు. ఈ ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు 99 రోజులపాటు జరగనున్నవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఖానాపూర్ మున్సిపాలిటీలోని 11వ వార్డు 12వ వార్డు లోని కాలనీవాసులతో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 11వ వార్డు కౌన్సిలర్ చిన్నం సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 11వ వార్డు కాలనీవాసులు పాల్గొని విజయవంతం చేయాలని వార్డును మరింత సుందరీకరణగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ పోశెట్టి, రెవెన్యూ ఆర్ఓ రామకృష్ణ, ఎన్రోల్మెంట్ ఇంజనీర్ చైతన్, నాయకులు కంఠం రవి, షబ్బీర్ పాషా, విజేందర్, కమల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ప్రారంభం

**భీమదేవరపల్లి మార్చి 06 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముల్కనూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం పరిశుభ్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.మార్చి 6 నుండి మార్చి 16 వరకు గ్రామంలోని ప్రతి వార్డు,ప్రతి వీధిలో పరిశుభ్రతను కాపాడాలని వార్డు సభ్యులకు పంచాయతీ కార్యదర్శి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాన్ని వార్డు సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. మార్చి 6 నుంచి 16 వరకు గ్రామంలోని అన్ని వీధుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# సూధనపల్లి ఐక్యతే శక్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఉదారత

ఎస్సై గంధ్ర సంతోష్

**కురవి, మార్చి 06 (జనంసాక్షి):** కురవి మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో సూధనపల్లి ఐక్యతే శక్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెంచీలు, పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పాఠశాలలో మరియు గ్రామ పంచాయతీకి సీ.సీ కెమెరాలు అందించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సినీ కళామతల్లి ముద్దుబిడ్డ నంది అవార్డు గ్రహీత రాగిణి , రేడియో జాకీ ,యాంకర్ వేణు శ్రీరామ్, కవి, సినిమా రచయిత, ఆస్ట్రాలజర్ బొల్లోజు భరత్ ,ముఖ్యఅతిథిగా సిరోల్ ఎస్సై గంధ్ర సంతోష్, పాత్రికేయ మిత్రులు మహబూబాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై గంధ్ర సంతోష్ మాట్లాడుతూ ఊరికి ఉపకారం చేయాలనే ఆలోచనతో తాము చదివిన పాఠశాలకు, పుట్టిన ఊరును అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ వంతుగా సూధనపల్లి ఐక్యతే శక్తి వెల్ఫేర్ అసోసియేషన్ వారు ముందుకు వచ్చినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగిణి మాట్లాడుతూ తాము చదివిన పాఠశాలకు సేవ చేయడం, పుట్టిన ఊరికి తమ వంతు సాయాన్ని అందించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సూధనపల్లి ఐక్యత శక్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సినీ దర్శకులు నీలం రాజు గారు మాట్లాడుతూ 2025 లో స్థాపించిన ఈ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటగా ప్రభుత్వ పాఠశాల నుంచే మా యొక్క కార్యక్రమాలను అందించడం జరిగింది .గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అలాగే పాఠశాలకు మరియు గ్రామపంచాయతీ కి సీ.సీ కెమెరాలను అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో శోధన పెల్లి ఐక్యత శక్తి వెల్ఫేర్



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ. మధుసూదన్ కోశాధికారి ఎన్. ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ జాయింట్ సెక్రెటరీ మద్దెల రాంప్రసాద్, సూదనపల్లి ఐక్యతే శక్తి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సూదనపల్లి గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న, ఉప సర్పంచ్ వెంపటి విజయ్, వార్డు మెంబర్లు ఏ .లింగన్న వెంబటీ దుర్గయ్య ,వీ .అరుణ శేఖర్, సందు కృష్ణవేణి వెంకన్న, గంగాధరి రజిత వెంకట నరసయ్య, గాండ్ల రజిత సతీష్, ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, ఎండి. అంజద్ పాషా, జి.బాలరాజు, బి .సరోజ,వి. శుభ ,కే. సారంగం ఏ. ప్రగతి, గ్రామ పెద్దలు, ఏ.ఏ.పీ.సి సభ్యులు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో గ్రామ పంచాయతీ సిబ్బంది దర్నా



**పాలకుర్తి, మార్చి 06 (జనంసాక్షి) :** ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఖాతాలో వేతనాలు వేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా మార్చి రెండో తేది గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు నేరుగా గ్రామపంచాయతీల ద్వారానే చెల్లించాలని పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ సర్క్యూలర్ జారీ ఉత్తర్వులు చేయడం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిందని, గ్రామ పంచాయతీ కార్మికులకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలో గత ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రెండో పీఆర్సీలో గుర్తించి కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ రవీందర్ కు వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల సోమన్న, ముస్తాఫా, పరంజ్యోతి, లక్ష్మి, యాదగిరి, సుశీల, ఎల్లమ్మ, అరుణ, రమణ, సోమయ్య, అంజద్ ఖాన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

హాజరైన దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్

**స్టేషన్ ఘన్ పూర్, (జనంసాక్షి) :** చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం లోశ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములలో భాగంగా ఎనిమిదవ రోజు ఉదయం నిత్య విధి హోమం అనంతరం, మహా పూర్ణాహుతి చక్రస్నా నం, ఆరుట్ల రాకేశ్ ఆచార్య, యాగ్నిక బృం దం నిర్వహించుట జరిగి నది. ఈ కార్యక్రమంల దేవస్థాన ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు దంప తులు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కే.మోహన్, అర్చకులు బి.రవీందర్ శర్మ, ఎస్ రంగాచార్యులు, ఎస్.కృష్ణమా చార్యులు, భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలి



**నల్లబెల్లి (జనంసాక్షి):** పదవ తరగతి పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించాలని తెలంగాణ దళిత విద్య వంతల వేదిక వరంగల్ జిల్లా కార్యదర్శి బట్ట సాంబయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోనీ పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. ఒక గోల్ ను ఏర్పాటు చేసుకొని మంచి లక్ష్య సాధన వైపు వెళ్లి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని సూచించారు. జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.5116, ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు రూ.3116 లా నగదును అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కోడవటంచ నరసింహ స్వామిని దర్శించుకున్న ప్రముఖులు



**రేగొండ, (జనంసాక్షి):** స్వయంభు నర సింహుడిగా కొలువుదీరిన శ్రీ కొడవ టంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శు క్రవారం తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనా చారి, భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గంద్ర వెంకటరమణారెడ్డి-జ్యోతి దంపతులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి వేరువేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన ప్రముఖులకు ఆలయ చైర్మన్ సంపత్ రావు స్వా గతం పలికి దగ్గరుండి స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను ఇప్పించారు. కార్యక్రమంలో ఆయా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుకు బీటలు పట్టించుకోని అధికారులు

ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్



**బెల్లంపల్లి, మార్చ్ 6, (జనంసాక్షి):** నిత్యం రద్దీగా ఉండే బెల్లంపల్లి బస్తీ గురిజాల రోడ్డుకు బీటలు పడి కుంగిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఎంసిపిఐ యూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఎంసిపిఐయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ బెల్లంపల్లి బస్తి నుండి వివిధ మండలాలకు వెళ్లే రోడ్డు మొత్తం కృంగి, బీటలు వారి పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అదే రోడ్డు గుండా కాలేజీలకు, హాస్టళ్లకు విద్యార్థులు నిత్యం వెళ్తుంటారని అన్నారు. బైకులు, ఆటోలు రంధ్రాల్లో టైర్లు పడి స్కిడ్ అవుతే చాలా పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. రోడ్డును అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటలు బారిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి వివిధ మండలాలకు నిత్యం వస్తూ వెళ్తున్న ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఎంసిపిఐయూ బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం



**ఏటూరునాగారం, (జనంసాక్షి):** మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలంగాణ ప్రభుత్వము మరియు సిసిఈ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన" ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక " కార్యక్రమమును ఈనెల 6వ తేది నుండి 15వ తేది వరకు వివిధ కార్యక్రమాలను చేయుటకు సంకల్పించినందున దానిని అనుసరించి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మొదటి రోజు కార్యక్రమాన్ని ప్రారంభించగా పది రోజుల షెడ్యూల్లో భాగంగా మొదటి రోజు కళాశాల ఆవరణంలోని ప్లాస్టిక్ ఏరివేత, అనవసర మొక్కల తొలగింపు, చెత్తాచెదారమును తీసివేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్. వెంకటయ్య, జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, జీవవేణి, శ్రీకాంత్,భాస్కర్, భారతి మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్యంపై సమావేశం

చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట శివానంద్



**చెన్నారావుపేట, మార్చి 6 (జనంసాక్షి):** గ్రామాలలో పది రోజులపాటు చేపట్టవలసిన ప్రత్యేక పారిశుధ్యం పై సమావేశాన్ని నిర్వహించినట్లు చెన్నారావుపేట ఎంపీడీవో వెంకటశివానంద్ తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్య దర్శులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణా ళికలో భాగంగా పది రోజుల పారిశుద్ధ్య ప్రణాళిక పై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో పది రోజులపాటు చేప ట్టాల్సిన పారిశుద్ధ్య ప్రణాళిక పై అవగాహన కల్పించారు. అలాగే పారి శుద్ధ్య నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన అంశాలపై సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి ఎంపీ ఓ రామ్మోహన్, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణ ధీర్, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## కౌన్సిలర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట మార్చి 6 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని 26వ వార్డు కౌన్సిలర్ భర్త బిఆర్ఎస్ నాయకులు మండల శ్రీనివాస్ . జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి. మునిగాల వెంకట్ రెడ్డి .లెక్కల విద్యాసాగర్ రెడ్డి .నల్ల మనోహర్ రెడ్డి. పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ . బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్ పెండెం వెంకటేశ్వర్లు జిజుల సాగర్, కడారి కుమార్, మంద ప్రసాద్ శరత్, కొమ్ముల కర్ణాకర్ భవన నిర్మాణ కార్మిక సంఘం రుద్రారపు పైడయ్య కార్యదర్శి అనంతగిరి రవి, క్రాంతి, రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



# వైభవోపేతంగా శ్రీ నాగులమ్మ పగిడిద్దరాజుల మహోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- భక్తులు కిక్కిరిసిపోవడంతో జనసంద్రోహంగా మారిన రాజుపేట కేంద్రం
- లోక కళ్యాణం కొరకు అగ్నిగుండంలో నడిచిన రామకృష్ణ స్వామీజీ
- నాగులమ్మ తల్లిని దర్శించుకున్న కుంజా సూర్య రామ్
- పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు





**మంగపేట మార్చి 06(జనంసాక్షి):** మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయితీ పరిధిలో గల లక్ష్మి నర్సాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ నాగులమ్మ ఆలయంలో మహా జాతర ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన గురువారం ఉదయం నుండి ప్రత్యేక పూజ నిర్వహించి రాత్రి 11 గంటల 45 నిమిషాల సమయంలో ఆలయ ధర్మకర్త, ప్రధాన పూజారి బాడిషా రామకృష్ణ స్వామీజీ శ్రీ నాగులమ్మ, పగిడిద్దరాజుల దివ్య కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతం గా నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణార్ధం ప్రజలందరూ సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ నాగులమ్మ ఆలయ ధర్మకర్త, ప్రధాన పూజారి బాడిషా రామకృష్ణ స్వామీజీ అగ్నిగుండంలో నడిచారు. ఈ శ్రీ నాగులమ్మ పగిడిద్దరాజుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడం కొరకు భక్తులు వివిధ రాష్ట్రాలైన చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వంటి సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలిరావడంతో రాజపేట పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకొని పూర్తిగా భక్తులతో కిక్కిరిసిపోయింది. అలాగే ఆలయ పరిసర ప్రాంతంలో సంస్కృతిక, ఫోక్ డాన్స్లతో కళాకారులు భక్తులను అలరింపజేశారు. శ్రీ నాగులమ్మ మహా జాతర ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం అమ్మవార్లను వేలాది సంఖ్యలో తరలివచ్చి దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. మహా జాతర నిర్వహణలో చివరి రోజైన శనివారం అమ్మవార్ల వన ప్రవేశం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త, ప్రధాన పూజారి బాడిషా రామకృష్ణ స్వామీజీ, నాగ రమేష్ లు తెలిపారు.



**శ్రీ నాగులమ్మ తల్లిని దర్శించుకున్న కుంజా సూర్య రామ్....**

మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయితీ పరిధిలో గల లక్ష్మి నర్సాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ నాగులమ్మ తల్లిని గురువారం రాత్రి 10 గంటల సమయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క కుమారుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య రామ్ శ్రీ నాగులమ్మ తల్లిని దర్శించుకొని శ్రీ నాగులమ్మ, పగడిద్దరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

**పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు...**

శ్రీ నాగులమ్మ మహా జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, స్థానిక ఎస్సై తిరునగిరి వెంకట రంగయ్య సూరి, ఏటూరు నాగారం ఎస్సైలు ఆర్. మహేష్, శ్రీకాంత్, నరేష్ లతో పాటు సుమారు 50 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్యే దొంతి సహకారంతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### ఎల్లాయ్యగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు



**చెన్నారావుపేట, మార్చి 6 (జనంసాక్షి):** మండలంలోని ఎల్లాయగూడెం గ్రామ పరిధిలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించినట్లు ఎల్లాయ్యగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు తెలిపారు. గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ నుండి పోచమ్మ గుడి వరకు, అంగడి బక్కయ్య ఇంటి నుండి పెద్దమ్మ గుడి వరకు, నెంబర్ 2 మాధవ నగర్ కాలనీలో మగ్గిడి సాంబయ్య ఇంటి వద్ద నుండి పోచమ్మ తల్లి గుడి వరకు నూతన విద్యుత్ స్థంబాలను శుక్రవారం ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాషబోయిన రమేష్, ఉప సర్పంచ్ పానుగంటి కొమురయ్య, మంద జనార్దన్, వార్డు సభ్యులు ఎదురుబోయిన వీరభద్రయ్య, లక్ష్మీ నర్సు, మల్టీ పర్పస్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక




**బెల్లంపల్లి, మార్చ్ 6, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రజాపాలనా – ప్రగతి ప్రణాళిక 99 మొదటిరోజు కార్యక్రమను ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి మాట్లాడుతూ 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమము సాగుతుందన్నారు. ప్రణాళిక బద్ధంగా పట్టణాన్ని అభివృద్ధిపరిచే ముఖ్య ఉద్దేశంతోటే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ముందు మానవహారం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 1, 7, 25 వార్డుల్లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులను ప్రారభించారు. ఈ కార్యక్రమములో బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ జె సంపత్, వైస్ చైర్మెన్ రాగంశెట్టి సత్యనారయణ, కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు, మెప్మా, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సిఓఈ విద్యార్థులు



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు బెల్లంపల్లి సీఓఈ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ విద్యాసాగర్ తెలిపారు. రాష్ట్రస్థాయి అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీలకు సీఓఈ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి, విద్యార్థులను అభినందించారు. బెల్లంపల్లిలో జరిగిన ఎస్జిఎఫ్ జోనల్ లెవెల్ పోటీల్లో జిల్లా తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. మహబూబాద్ పట్టణంలోని సాక్రీడ్ హాట్ హై స్కూల్ నీలికొండలో ఈనెల7 నుంచి 9 వరకు రాష్ట్రస్థాయి అండర్ 14 సాఫ్ట్బాల్ పోటీల్లో పాల్గొననున్నారని వివరించారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు డి విశ్వతేజ, పి రిసేంద్ర వర్మ, జి సుశాంత్, ఏ శ్రీ హర్షవర్ధన్, ఎస్ సంకిత్ సాయి, డి చైతన్య ఎస్ విజయ్ చంద్ర ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులను వైసీ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, సీనియర్ అధ్యాపకులు దశరథం, కొండలరావు, మంచిర్యాల డిసిఓ రమా కళ్యాణి, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎండి యాకుబ్, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చుకుర్తి రాజశేఖర్ అభినందించారు.

## బాలికలకు ప్రత్యేక వైద్య పరీక్షలు



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ఎంజేపీటీబీసీ, తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో శుక్రవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో బాలికలకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వైద్య బృందం వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బాలికల ల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన వైద్య సూచనలు అందజేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం లో ఇటువంటి వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని వైద్యులు తెలిపారు. ఎంజేపీటిబీసీ స్కూల్ మరియు కళాశాల ప్రిన్సిపల్ పి రమాదేవి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పెడియాట్రీషియన్ డా మూర్తి, గైనకాలజిస్ట్ డా కిరణ్ కుమారి, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డా. సుచరిత, సీహెచ్ఓ సత్తయ్య, హెచ్ఈఓ శ్రీనివాస్, ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్లు డా జుబైర్ హుస్సేన్, డా శిరీష పాల్గొన్నారు.

## కాంపౌండ్ వాల్ పనులు ప్రారంభం



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం కింద 10 లక్షల నిధులతో హైస్కూల్ కు మంజూరైన కాంపౌండ్ వాల్ పనులను సర్పంచ్ చిలుముల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గజెల్లి రాజ్ కుమార్, ఏపీవో రజియా, వార్డు సభ్యులు జాడి అన్నపూర్ణ, మాజీ ఉప సర్పంచ్ కంపెల చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాసరలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**బాసర, (జనంసాక్షి)** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని మురికి కాలువల లోని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు ముమ్మరంగా పనులు చేపట్టారు. సర్పంచ్ వెంకటేష్ గౌడ్ వార్డ్ మెంబర్లు పలు కాలనీలలో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఈవో ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని కాలనీవాసులను కోరారు.

## 11 వ వార్డు కౌన్సిలర్ న్యాయ వాదీ చిన్నం సత్యనారాయణకు సన్మానం

**ఖానాపూర్ రూరల్ 6 మార్చి (జనంసాక్షి):** ఖానాపూర్ మున్సిపల్ 11వ వార్డు నుండి మున్సిపల్ కౌన్సిలర్గా గెలుపొందిన న్యాయవాది చిన్నం సత్యనారాయణ మొదటిసారి ఖానాపూర్ కోర్టుకు విచ్చేసిన సందర్భంగా శుక్రవారం న్యాయవాదులు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు.తోటి న్యాయవాది కౌన్సిలర్ గా గెలుపొందడం హర్షించదగ్గ విషయం అని న్యాయవాదులు అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట మహేంద్ర, మట్టేరి శేఖర్,రమణ, కిషోర్ నాయక్, శివకుమార్ ,షబ్బీర్ పాషా, ఖదీర్, వేణు, సత్యనారాయణ ఉన్నారు.



## ములుగు జిల్లా యువకునికి సివిల్స్‌లో ర్యాంక్



**ఏటూరునాగారం,మార్చి 05(జనంసాక్షి).**ములుగు జిల్లా ఏటూరునాగారం మం డలానికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ తన కృషి, పట్టుదల తో మరో విజయాన్ని సాధిం చారు. కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమేనని ఆయన నిరూపించారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్?1 పరీక్షల్లో 105వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్, డీఎస్పీ శిక్షణ పొందుతూనే తాజాగా విడుదలైన యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో 793వ ర్యాంక్ సాధించి ములుగు జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ప్రవీణ్‌ను పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న ఆయన నానమ్మ ఎంతో కష్టపడి పెంచారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ చదువులో ముందుకు సాగిన ప్రవీణ్ ఈ విజయాన్ని అందుకోవడం ప్రేరణగా నిలుస్తోంది.ప్రవీణ్ సాధించిన ఈ విజయంపై స్థానిక ప్రజలు,స్నేహితులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**పాలకుర్తి, మార్చి 06 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని పాలకుర్తి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు కలెక్టర్ గా లావుడ్యా పావని, జిల్లా విద్యాశాఖ అధికారిగా హలావత్ నవీన్, డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్గా లిఖిత, ఎంఈవోగా నిఖిల్, ఆర్ జె డి గా మహేందర్, లు విధులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యా యుల కృషి అనిర్వచనీయమైందని తెలిపారు. విద్యాభోదనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, బలరాం, అశోక్, మరియా జశ్రుత, నరసింహమూర్తి, మాలతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత, అభివృద్ధి సమాజానికి మార్గదర్శకం

### ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**భైంసా మార్చి 06 (జనం సాక్షి)** ఆధ్యాత్మికత, అభివృద్ధి సమాజానికి మార్గదర్శక మని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు శుక్రవారంలోకేశ్వరం మండలంలోని బ్రహ్మేశ్వర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శ్రీ సత్యానంద సరస్వతి స్వామిజీ 100వ శతజయంతి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవార్ రామారావు పటేల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిజీకి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బాగాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులతో కలిసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీసభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ శ్రీనివాస్



పాలకుర్తి, మార్చి 06 (జనంసాక్షి) గ్రామీణ పేదలకు వైద్య సేవలు అందించేందుకు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాతాపురం సర్పంచ్ లోనే శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలంలోని శాతాపురంలో హైదరాబాద్ సూరారం కు చెందిన మల్లారెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శాతాపురం గ్రామానికి చెందిన మారుజోడు శంకర్ ప్రోత్సాహంతో శాతాపురం ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్యం చేయించుకోలేక అనారోగ్య బారిన పడుచున్నారని తెలిపారు. మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో షుగర్, బిపి, గుండె పరీక్షలతోపాటు మోకాళ్ల నొప్పులు, కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ పోలాస విగ్నేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి లక్ష్యమన్నారు. పేదలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శాతాపురంలో నిర్వహించిన ఉచిత వైద్య సేవలో 120 మంది పాల్గొన్నారు, వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశామని తెలిపారు.9666361935 నంబర్ సంప్రదిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి జనరల్ సర్జన్ డాక్టర్ శ్రేయ, జనరల్ మెడిసిన్ డాక్టర్ సాయి దివ్య, బి ఎం ఎం ఎస్ డాక్టర్ శ్రేయ, నర్సింగ్ స్టాఫ్ దేవదాస్, లావణ్య లతోపాటు ఉప సర్పంచ్ పసులాది యాకయ్య, పంచాయతీ కార్యదర్శి కట్ల రాజు, మాజీ ఉప సర్పంచ్ మారుజోడు సంతోష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా పిఆర్టియు

### ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి



**పరకాల, మార్చి 6 (జనం సాక్షి):** పరకాల పట్టణానికి చెందిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొత్తపల్లి గోరి మండలం దామరంచపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్)గా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ పి ఆర్ టి యు సభ్యుడు దొమ్మటి ప్రసంగి కుటుంబాన్ని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.దశదిన కర్మ సందర్భంగా పరకాలలోని వారి స్వగృహాన్ని సందర్శించిన ఆయన మృతునికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పి ఆర్ టి యు సంఘం తరఫున ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వం ఒక రక్షణ కవచం లాంటిదని, సభ్యులు సేవలో ఉన్నంతకాలం మాత్రమే కాకుండా, వారి మరణానంతరం కూడా సంఘం కుటుంబాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. దొమ్మటి ప్రసంగి కుటుంబానికి రావలసిన డెత్ గ్రాట్యుటీతో పాటు ఇతర అన్ని ఆర్థిక ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించే దిశగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కారుణ్య నియామకం కింద రెండు నెలల్లోపు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రేగురీ సుబాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, రేగొండ మండల అధ్యక్షులు దుస్స సదాకర్, ప్రధాన కార్యదర్శి మంతెన విజయ్ కుమార్, జిల్లా, రాష్ట్ర నాయకులు విజయభాస్కర్, పోలు నాగరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మొడెం రాజేంద్ర బాబు, పరకాల మండల అధ్యక్షులు దగ్గు తిరుపతి రావు, చిలువేరు సురేందర్, దొమ్మటి భద్రయ్య, శంకరయ్య, సారయ్య, పసుల నర్సయ్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు భయాన్ని వదిలి పట్టుదలతో సంసిద్ధం కావాలి




**బాసర, మార్చ్ 06 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని స్థానిక ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్, కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎడ్మిట్ ఫ్యూచర్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. వ్యక్తిగత క్రమశిక్షణతో విద్యార్థులు విద్యను అభ్యసించినట్లయితే మంచి ఫలితాలు సాధించి, కన్న తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకువస్తారని అన్నారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విషయాన్ని గుర్తు చేసి వారిని ఆదర్శంగా తీసుకుని పది పరీక్షలకు పకడ్బందీగా సంసిద్ధులు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వక్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 06(జనంసాక్షి ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను ఉమ్మడి జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలుపై ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బజ్జు, అదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, అదిలాబాద్ కలెక్టర్ రాజర్షి  షా, ఎస్పీ అనిల్ మహాజన్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా  కొమరం భాయ్ ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, మరమ్మత్తులు ఏవైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టకు సాగునీరు అందించాలని తెలిపారు. వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, సి ఎం ఆర్ వ్యవహారంలో మిల్లర్ల నుంచి ధాన్యం రికవరీ కేసుల పురోగతి వంటి అంశాలపై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని, మాధకుద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను 10 నుండి 15 రోజుల్లో పరిష్కరించాలని, అధికారుల తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, వారి పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలని, దీనితో బాధితులకు సకాలంలో సాంత్వన లభిస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు, కుల, నివాస, ఇతర ఆర్జీలను నిబంధనలకు లోబడి పరిశీలించి సకాలంలో ఆన్లైన్ లో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాసర సరస్వతి ఆలయంలో అన్ని సేవలను ఆన్లైన్ లో అందుబాటులో తేవాలని, బాసర ఐఐఐటి లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా, ప్రజా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జిల్లాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండు సంవత్సరాల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేసే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంచాలని అన్నారు. జిల్లాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, రోడ్ల భద్రత, సురక్షిత ప్రయాణానికి చర్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ, పిల్లల భద్రత, డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమాలు, విద్య, యువత క్రీడల అభివృద్ధి, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి జిల్లా కలెక్టర్ కె హరిత, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ పరిశుభ్రత

## మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్



**రామకృష్ణాపూర్, మార్చి 06(జనంసాక్షి):** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం ప్రముఖ పాత్ర పోషిస్తుందని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక రాజీవ్ చౌక్ లో శుక్రవారం ప్రగతి ప్రణాళికపై మున్సిపల్  సిబ్బంది, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం 99 రోజుల పాటు కొనసాగుతుందని, మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాల ఏర్పాట్లు, ఇతర మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఉన్న సదుపాయాల నిర్వహణ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సభ్యులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ప్రారంభమైన మరో రేషన్ షాప్



**నేరడిగొండమార్చి6(జనంసాక్షి):** గ్రామంలో 1400 పైచిలుకు రేషన్ లబ్ధిదారులు ఉండగా కేవలం ఒకటే రేషన్ దుకాణం ఉండడం,ఊరికి పడమర వైపున ఉన్న దాదాపు 70% ప్రజలు రేషన్ తీసుకోవడానికి రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరగడం ,దూర భారం వలన వృద్ధులు,ఇతరులు ఇబ్బందులుఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సామాజిక కార్యకర్త,వార్డు సభ్యులు సాబ్లే సంతోష్ సింగ్ లు ఎమ్మార్వో ఎంఎ కలీం ని కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను సవివరంగా వివరించడం జరిగింది.దానికి వారు సానుకూలంగా స్పందించి జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి మా సమస్యను పంపడం జరిగింది.నేటి వరకు మరో రేషన్ షాప్ మంజూరు కాకపోవడంతో స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి  ఈ సమస్యను గుర్తించి ఇప్పుడున్న రేషన్ డీలర్ తో మాట్లాడి అదనంగా రోడ్డుకు పై వైపున హైస్కూల్ వద్ద అదనంగా మరో షాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది.శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్  చేతుల మీదుగా నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి తో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నెరడిగొండ గ్రామస్తులందరి తరపున గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉపాధ్యాయుల జీతాల పై దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం

## ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**పరకాల, మార్చి 6 (జనం సాక్షి):** రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల వేతనాలపై వస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పరకాలలో బయోసైన్స్ కాంప్లెక్స్ మీటింగ్ కు ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఉపాధ్యాయులకు మంచి పిఆర్సి తోపాటు పదవీ విరమణ పొందగానే వారికి బెనిఫిట్స్ రెండు నెలల్లో ఇప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న కౌకొండ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు మనోరమ, ఊరుగొండ ఉన్నత పాఠశాలకు చెందిన స్వరూప రాణి లను ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులందరూ ఎమ్మెల్సీ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మధు, మండల విద్యాశాఖాదికారిని రమ,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎం. తిరుపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శి పి. శ్రీ హరి, పి ఆర్ టి యు నాయకులు, బయో సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.



# జడ్పీఎస్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ :సర్పంచ్ పోరిక సరిత



**ఏటూరునాగారం,మార్చి 05(జనంసాక్షి).** మండలం లోని రామన్నగూడెం, కోయగూడ గ్రామ పంచాయతీ జడ్పీఎస్ఎస్  10వ తరగతి విద్యార్థి, విద్యార్థినీలకు కోయగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పోరిక సరిత, మండల ఎంఈఓ కొయ్యాడ మల్లయ్య ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థుల కి పరీక్ష మెటీరియల్ ప్యాడ్, పెన్నులు, పెన్సిల్, రబ్బర్ పంపిణీ  చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ, మండలం ఫస్ట్ ర్యాంకర్ వచ్చిన విద్యార్థులకు 5116 రూపాయలు బహుమతి ఇచ్చి తల్లి దండ్రుల సమక్షంలో సన్మానం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గార గాంధీ, వార్డ్ మెంబెర్ పోదేంఅన్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైస్ చైర్మన్ గా ఏకు దివ్య  బాధ్యతల స్వీకరణ

**పరకాల, మార్చి 6 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోజున నూతన పాలకమండలి బాధ్యతల స్వీకారోత్సవంలో భాగంగా ఏకు దివ్య విద్యాసాగర్ మున్సిపల్ వైస్ చైర్పర్సన్గా పదవీ బాధ్యతలుస్వీకరించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమెను అభినందిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి సహకారంతో పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.స్థానిక వార్డ్ సభ్యులు,పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక చైర్మన్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ఉప సర్పంచ్ లు దోహద పడాలి

## ఉప సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధికి ఉప సర్పంచ్ లు దోహద పడాలని ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ అన్నారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా ఉప సర్పంచ్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్ కీలకపాత్ర పోషించాలని సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలోను ఉప సర్పంచ్ లు ప్రత్యేక చొరవ చూపించాలని ఆయన కోరారు. అనంతరం ఉప సర్పంచ్ ల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ని కార్తీక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఒడ్డి చంద్రయ్య (మహాదేవపూర్), జిల్లా అధ్యక్షులుగా గట్టు ప్రదీప్ గౌడ్ (గోరి కొత్తపల్లి), జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా బొబ్బిలి రాజు (కొయ్యూర్), ప్రధాన కార్యదర్శిగా పెండెల శంకర్ (రేగొండ), ఉపాధ్యక్షులుగా చమ్మాల సుధీర్ కుమార్ (మహాదేవపూర్), మొగిలి శంకర్ (గణపురం), కోశాధికారిగా ఆలం స్వర్ణలత (మహాముత్తారం), సహాయ కార్యదర్శిగా బుర్ర వెంకటేష్ గౌడ్ (చిట్యాల), అధికారప్రతినిధిగా కొండగొర్ల బాణయ్య (కాటారం)లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచ్ లు పాల్గొన్నారు.





## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ మార్చి6(జనంసాక్షి):**మండల కేంద్రంలోని స్థానిక పిహెచ్ సిలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా అధికారులతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు.



## పంకెనలో పారిశుధ్య పనుల పరిశీలన

పలిమెల: మార్చి 06:జనం సాక్షి :జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎంపీయూపీఎస్ పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను శుభ్రం చేసి, చెత్తను తొలగించి, చెట్లకు నీళ్లు పట్టించారు. విద్యార్థులు మరియు చిన్నారులకు శుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాగె వైకుంఠం మాట్లాడుతూ పంకెన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**మంగపేట మార్చి 06 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ' ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' లో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బద్రు, డిఎల్పిఓ శ్రీధర్ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనిలో అన్ని శాఖల అధికారులు శ్రద్ధతో సమన్వయంతో పనిచేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బద్రు, డిఎల్పిఓ శ్రీధర్, స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ యాకయ్య, డిఆర్డిఓ డిపిఎం సుజాత, ఐకెపి ఎపిఎం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

### సర్పంచ్ పోరిక సరిత



**ఏటూరునాగారం, మార్చి 05(జనంసాక్షి) :** మండలం లోని రామన్నగూడెం జడ్పీఎస్‌ఎస్ 10వ తరగతి విద్యార్థి, విద్యార్థినీ లకు కోయగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పోరిక సరిత, మండల ఎంఈఓ కొయ్యాడ మల్లయ్య ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ ప్యాడ్, పెన్నులు, పెన్సిల్, రబ్బర్ పంపిణీ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ, మండలం ఫస్ట్ ర్యాంకర్ వచ్చిన విద్యార్థులకు 5116 రూపాయలు బహుమతి ఇచ్చి తల్లి దండ్రుల సమక్షంలో సన్మానం చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గార గాంధీ, వార్డ్ మెంబెర్ పోదేం రాంబాబు, ఎంఈఓ మల్లయ్య, టీచర్లు వెంకటేష్, అన్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగస్వామ్యులవ్వాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత,వైస్ చైర్మన్ అల్లం రమ



**కేసముద్రం, మార్చి 6 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా..మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ..పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో మౌలిక వసతుల కల్పన,పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల కార్యచరణ పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుందని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు వేముల భారతి,ధరావత్ కిషోర్,కనుకుల సుభద్ర,తరాల వీరేష్,బానోత్ విజయ,వల్లందాస్ ఉమా,జాటోత్ సుజాత,బానోత్ అరుణకుమారి,మేకల శారద, దూడపాక కృష్ణ,ఆగే రాము,రావుల వినయ్ రెడ్డి, అధికారులు,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్రజాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య సేవలు



**చెన్నూర్ మర్చి 06 (జనం సాక్షి) :** చెన్నూరు మండలం అగ్రజాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇవ్వాళ ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ని మాతా శిశు సంరక్షణ జనరల్, ఫిజీషియన్,ఆర్థోపెడిక్, కంటికి పరీక్షలు, దంతాలు, ఎముకలు, పాలురకాల ప్రత్యేక డాక్టర్ లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహింరు. ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి సరిపడ మందులను అందజేసి ఎవరికైతే ఆధునిక వైద్యం అందించ అవసరం ఉందో వారిని మంచిర్యాలకు రిఫర్ చేసి పంపించారు. జిల్లాలోని అన్ని ప్రథమ చికిత్స కేంద్రాలలో 99 రోజుల పాటు ఇదే మాదిరిగా క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలని వైద్య అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్ రాజమణి ఉపసర్పంచ్ వసంత్ శ్యాంసుందర్ స్థానిక వైద్యాధికారి కృష్ణ తేజ పాల్గొన్నారు

## ఎం జే పీ పెద్దాపూర్ పాఠశాలలో 9వ వార్షికోత్సవం



**ఆత్మకూరు, మర్చి6 (జనం సాక్షి):** శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో 9వ వార్షికోత్సవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదటగా జ్యోతి బా పూలే, సావిత్రి బాయి పూలే చిత్రపటాలకు పూల మాలతో సత్కరించి జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పరకాల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ సాయి శరత్,అడిషనల్ జడ్జ్ శ్రీవల్లి శైలజ,గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక,ఆర్ సి ఓ రాజ్ కుమార్,మా ఫౌండేషన్ చైర్మన్ శివప్రసాద్,డి సి పి యు ప్రవీణ్,విజయ్,ఎఫ్ ఎం ఎం ఎస్ ఎస్ ఎస్,కరాటే మాస్టర్ సుమన్ పెద్దాపూర్ సర్పంచ్ ఎలుకటి రవి,వైస్ సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి సాయి శరత్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, మార్కుల కన్నా జ్ఞనం ముఖ్యమన్నారు.ని,ఎంత ఎక్కువ కష్టపడితే అంత పైకి ఎదగగల మని సూచించారు,అలాగే డా. రాధిక మాట్లాడుతూ విద్యార్థులు కష్టం తో కాకుండా ఇష్టపడి చదవాలి,నచ్చిన సబ్జెక్ట్ తీసుకొని దాంట్లో ముందుకు సాగాలని,అనుకున్నది సాధించేవరకు మన చదువును ఆపకూడదని నెలకొకసారి విద్యార్థులకు గైనిక్ సమస్యల గూర్చి తెలియపరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

## మోడీ కృతజ్ఞతలు : బీజెపి సోషల్ మీడియా కన్వీనర్ సురేష్



**మొగుళ్ళపల్లి మార్చి 6 (జనం సాక్షి) :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా మూడు నెలల రేషను ఒకేసారి అందించాలనే నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని. మొగుళ్ళపల్లి మండల బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం మీడియా తో మాట్లాడిన ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సురేష్ పిలుపునిచ్చారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుధ్య పనులు చేపట్టాలని వివరించారు. పెండింగ్ లో ఉన్న ఫైల్స్ లను పరిష్కరించాలని పేర్కొన్నారు.వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్,ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య,వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, నిర్మల్,భైంసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి,షిండే ఆనంద్ రావు పటేల్,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

### ఉద్యానవన అధికారి అరుణ్ కుమార్



**నెన్నెల, మార్చ్ 6, (జనంసాక్షి) :** మామిడి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానవన అధికారి అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నెన్నెల మండల కేంద్రంలోని రైతువేదికలో ఉద్యానవన శాఖ ద్వారా ఆత్మ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖలో సబ్సిడీలు, కూరగాయలు, మామిడి తోటలో యాజమాన్య పద్ధతులపై వివరించారు. రైతులకు సబ్సిడీపై కూరగాయల ట్రేలు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం మామిడి తోటలో నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యంపై రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో నెన్నెల మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన, ఏఈఓ రాంచందర్, హెచ్ఈఓ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో పని చేస్తేనే విజయం

### కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

### ఆదర్శలో అలరించిన ఆదర్శ వైభవ్ వేడుకలు




**కాటారం మార్చి 6 ( జనం సాక్షి ) :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలు లో జరిగిన వేడుకల్లో పాల్గొని కష్టపడి చదివితేనే జీవితంలో విజయాలు సాధ్యమవుతాయని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా నిర్వహించిన “ఆదర్శ వైభవ్” కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలను అలవరుచుకుని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గర్వకారణంగా నిలిచేలా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఆకట్టుకున్నాయి. అనంతరం పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.